@vaartanews @mvnewstv www.mivaartanews.com

మీ వార్త

TGBIL/25/A0512

AP EDITION

విజయవాడ

ప్రతి అక్షరం... ప్రజల కోసం

సంపుటి : 2
సంచిక : 260

మంగళవారం 6 అక్టోబర్ 2026

పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

- వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?: చంద్రబాబు
- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి - మిగతా3లో



## భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి



## వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

- కడప టికెట్ కోసం రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారని జగన్‌పై తీవ్ర ఆరోపణలు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- పల్లె పండుగ 3.0, జలజీవన్ మిషన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

**అమరావతి**

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాలతో తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మౌనం వహించడం ఆయన నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల - మిగతా3లో



## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

## ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి

- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం
- భారీ పెట్టుబడులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది
- సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు



# నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

- 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!
- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ - మిగతా3లో



## ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

# రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



**అమరావతి**

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర - మిగతా3లో



## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమాసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మెలిన్



## భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి



## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

# బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

- సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం
- అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు
- తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ
- అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది.
- ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం
- ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు



హైదరాబాద్

ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, - మిగతా3లో



## ఏడాదిన్నరలోగా భూసర్వే పూర్తి

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి
- ఎప్పుడో 125 ఏళ్ల క్రితం భూసర్వే జరిగింది
- ఇప్పటికీ భూ సంబంధిత వివాదాలు కొనసాగుతున్నాయి
- భూముల సమగ్ర సర్వేతో భవిష్యత్‌లో ఎలాంటి భూ వివాదాలు తలెత్తవు
- గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి
- అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రస్థాయిలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తాం

## రసవత్తరంగా ముక్కోణపు పోరు

- ఈ నెల 9న ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు
- తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో 10 సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు
- గెలుపే లక్ష్యంగా కార్మిక సంఘాలు అడుగులు వేస్తున్నాయి
- అధికార కాంగ్రెస్ పార్టీ టీడబ్ల్యూయూకు మద్దతు ప్రకటించడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.




## సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్



- సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా
- ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్
- రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది.

హైదరాబాద్

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు - మిగతా3లో



## ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి
- ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్!
- నితిన్‌గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి
- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.
- ఎల్బీనగర్ ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి
- 5 రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్

తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్?అండ్?బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్'-2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-65, 6౦2 లేన్ల విస్తరణ, ఆర్?ఆర్?ఆర్ ఉత్తర--దక్షిణ భాగాలు, - మిగతా3లో



## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమాసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మెలిన్

# గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, పలు కీలక అంశాలపై ప్రతిపక్ష నేతకు సవాల్ విసిరారు. సభలో చంద్రబాబు మాట్లాడుతూ, “ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ రోజు ప్రొద్దుటూరులో ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రారంభించాం. తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో ఈ పథకానికి ‘అమరజీవి జలధార’ అని పేరు పెట్టాం. నీళ్లు తాగిన ప్రతిసారీ ఆయన త్యాగం గుర్తుకురావాలి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. మహిళల నీటి కష్టాలు తీరడంతో పాటు వారి శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయి” అని వివరించారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, ఇతర రాష్ట్రాలు వేల కోట్లు వినియోగించుకుంటే, గొడ్డలి పార్టీ కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.



### రాయలసీమ దశ మార్చేస్తాం.. రత్నాల సీమగా తీర్చిదిద్దుతాం

రాయలసీమ అభివృద్ధిపై తనకున్న దార్శనికతను వివరిస్తూ, “ఒకప్పుడు కరువు సీమ, రాళ్ల సీమగా పిలిచిన ఈ ప్రాంతాన్ని రత్నాల సీమగా, దేశంలోనే అగ్రగామిగా నిలబెడతాం. మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో ప్రపంచానికి ఒక హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టాం. రెండేళ్లలో రూ.24,000 కోట్లు ఖర్చు చేశాం. గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. తేడా మీరే గమనించండి” అని అన్నారు. “రాయలసీమలో కేవలం హార్టికల్చర్ మాత్రమే కాదు, రాబోయే రెండేళ్లలో నెలకు రెండు శాటిలైట్లను ఇక్కడి నుంచే ప్రయోగించేలా స్పేస్ టెక్నాలజీ, పుట్టపర్తి నుంచి శత్రుదేశాల గుండెల్లో వణుకు పుట్టించే ఐదో తరం ఫైటర్ జెట్‌లను తయారు చేసే ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నాయి. ఒకప్పుడు స్వర్ణగిరిగా పిలిపించుకున్న జొన్నగిరిలో మళ్లీ బంగారు గనులు వచ్చాయి. రాయలసీమ సత్తా ఇది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. బుల్లెట్ రైళ్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ కూడా ఇక్కడికే వస్తుంది. ఈ ప్రాంత యువత బుల్లెట్‌లా దూసుకుపోవాలి” అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పవన్ కల్యాణ్ నాయకత్వంలో పల్లెల ప్రగతి

కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. “నా మిత్రుడు పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి కొత్త రూటు వేశారు. మరెక్కడా లేని విధంగా పవన్ కల్యాణ్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు పెట్టించారు. ఆయన నాయకత్వంలో రెండున్నర దశాబ్దాల తర్వాత 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. పంచాయతీలకు రూ.4,136 కోట్ల నిధులు విడుదల చేయించాం. లక్షకు పైగా పంట కుంటలు, గోకులాలు ఏర్పాటు చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నాం” అని ప్రకటించారు.

### గొడ్డలి పార్టీకి సూటి ప్రశ్నలు.. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి

ఈ క్రమంలో గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. “ఈ కడప గడ్డ, ప్రొద్దుటూరు నుంచే సవాల్ విసురుతున్నా. వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిపోయింది. రూ.40 కోట్ల సుపారీ గుట్టు విప్పింది. దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? లిక్కర్ స్కామ్‌లో వేల కోట్లు దోచిన అంతిమ లబ్ధిదారు కూడా నువ్వేనని అన్ని వేళ్లూ నీ వైపే చూపిస్తున్నాయి. సమాధానం చెప్పగలవా?” అని నిలదీశారు. “ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు చేసి యువత జీవితాలతో ఆడుకున్నారు. ఇసుకను దోచుకున్నారు. మేము అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానం తెచ్చాం. మద్యం ధరల విషయంలోనూ పారదర్శకంగా ఉన్నాం. కానీ, వాళ్లు నేరాలు చేసి, ఆ నెపాన్ని ఎదుటివారిపై రుద్దడమే పనిగా పెట్టుకున్నారు. అదే వారి డీఎన్‌ఏ. వారికి అభివృద్ధి సిద్ధాంతం కాదు, కుట్రలు, హింసా రాజకీయాలే వారి సిద్ధాంతం” అని దుయ్యబట్టారు.

### ప్రొద్దుటూరుకు వరాలు.. స్థానిక సమస్యలకు పరిష్కారం

స్థానిక ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి కోరిక మేరకు ప్రొద్దుటూరు అభివృద్ధికి పలు వరాలు ప్రకటించారు. డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.35 కోట్లు, కొర్రపాడు రోడ్డు విస్తరణకు రూ.8 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ మార్కెట్ రీమోడలింగ్ పనులను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజోలి, అలగనూరు రిజర్వాయర్ల పనులను కూడా పూర్తి చేసి సాగునీటి సమస్యను తీరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు

చివరగా, ప్రజల మద్దతును కోరుతూ, “కేంద్రంలో మోడీ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనతో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ వేగంతో దూసుకెళ్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి, అభివృద్ధికి పట్టం కట్టండి,” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరైన ప్రజల ఉత్సాహాన్ని చూసి, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, “భారత్ మాతా కీ జై, తెలుగు తల్లికి జై” నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి

రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులను కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించిన 388 ప్రాజెక్టుల వల్ల సుమారు 14 లక్షల కోట్ల పెట్టుబడులు, 10,79,000 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖపట్నం భాగస్వామ్య సదస్సుకు ముందే కనీసం 75 నుంచి 80 శాతం ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకున్న అడ్డంకుల్ని తొలగించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.



### ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు ఉపాధి

రాష్ట్రంలో ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల్లో పరిశ్రమలు, వాణిజ్య రంగానికి చెందినవే అత్యధికంగా ఉన్నాయి. ఈ శాఖకు సంబంధించి 110 ప్రాజెక్టుల ద్వారా 4,91,000 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 3,52,000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదించాయి. విద్యుత్ శాఖ పరిధిలో 97 ప్రాజెక్టులు, 4,15,000 కోట్ల పెట్టుబడులతో 4,74,000 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఐటీ శాఖకు చెందిన 83 ప్రాజెక్టుల ద్వారా 4,60,000 కోట్ల పెట్టుబడులతో 2,06,000 మందికి ఉపాధి రానుంది. పర్యాటక రంగంలో 63 ప్రాజెక్టుల ద్వారా 13 వేల కోట్ల పెట్టుబడులతో 22 వేల ఉద్యోగాలు ప్రతిపాదించారు.

ఐ అండ్ ఐ పరిధిలో 5 ప్రాజెక్టులు12 వేల కోట్లతో 8 వేల మందికి, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని 30 ప్రాజెక్టులు 15 వేల కోట్లతో 17 వేల మందికి ఉపాధి కల్పించనున్నాయి. మొత్తం ఎస్ఐపీబీ ఆమోదించిన పెట్టుబడుల్లో పరిశ్రమలు, ఐటీ, నెడ్‌క్యాప్ ప్రాజెక్టుల వాటానే 98 శాతంగా ఉంది. మొత్తం పెట్టుబడుల్లో పరిశ్రమలశాఖ 35 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఐటీ రంగం 33 శాతం, నెడ్‌క్యాప్ 30 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గత నెలలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన 29 ప్రాజెక్టులను మినహాయిస్తే అంతకుముందు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 359 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 179 ప్రాజెక్టులు శంకుస్థాపన లేదా ఆ తర్వాతి దశల్లో ఉన్నాయి. మరో 180 ప్రాజెక్టులు ప్రభుత్వ జీవోలు, భూసేకరణ ప్రక్రియ దశలో ఉన్నాయి.

“మేము ఇతర రాష్ట్రాల కంటే వేగంగా అనుమతులను మంజూరు చేస్తున్నాము. ఉదాహరణకు గూగుల్ డేటా సెంటర్ కోసం ‘ప్రీ-ఫ్యాబ్’ (యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి మేము ఫిబ్రవరిలోనే అనుమతులు జారీ చేశాము. భూమికి సంబంధించిన అనుమతులు, పర్యావరణ అనుమతి (జుజ)ఇతర అవసరాలకు సంబంధించిన అనుమతులు కూడా అంతే వేగంగా మంజూరు చేశారు. ఫలితంగా ఆ ప్రీ-ఫ్యాబ్ యూనిట్ నవంబర్‌లో ప్రారంభం కానుంది. భూమి అందుబాటులో ఉన్న చోట మేము వెంటనే దానిని కేటాయిస్తాము. అయితే భూసేకరణ అవసరమైన సందర్భాల్లో కొంత జాప్యం జరుగుతుంది. మేము 9,000 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని యోచిస్తున్నాము. ఇందుకోసం రూ.2,500 కోట్ల రుణం తీసుకుంటున్నాం” -యువరాజ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి

గ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యం : నవంబర్‌లోగా ఈ ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేయించడమే అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం శంకుస్థాపన దశకు చేరుకున్న ప్రాజెక్టుల సంఖ్య 46గా ఉంది. మరో 104 ప్రాజెక్టుల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 11 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికాగా 18 ప్రాజెక్టులు ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన దశలో 123 ప్రాజెక్టులు ఉండగా 57 ప్రాజెక్టులు భూసేకరణ ప్రక్రియలో ఉన్నాయి. 75 శాతం గ్రౌండింగ్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భూసేకరణ, ఉత్తర్వుల దశలో ఉన్న ప్రాజెక్టుల్లో మరో 90 ప్రాజెక్టులను శంకుస్థాపన దశకు తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు.

పెట్టుబడి ప్రాజెక్టుల నిర్మాణంలో అనుమతుల కారణంగా జాప్యం లేకుండా ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. భూముల యాజమాన్య హక్కులు పూర్తిగా చేతికి వచ్చిన తర్వాతే అనుమతులు ఇచ్చే పాత విధానానికి భిన్నంగా భూసేకరణ ప్రక్రియకు ముందే అవసరమైన అనుమతులు అందిస్తోంది. భూసేకరణ జరుగుతున్న సమయంలోనే పర్యావరణ అనుమతులు, భవన నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్స్ వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేస్తోంది. భూములు అందుబాటులో ఉన్నచోట వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు. తద్వారా భూములు అప్పగించిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఏర్పడుతోంది. ఈ విధానంతో ప్రాజెక్టులు అనుమతుల దశలోనే ఎక్కువ కాలం నిలిచిపోకుండా గ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### పనుల పురోగతి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుమతులు వేగంగా ఇస్తున్నామని పరిశ్రమలశాఖ చెబుతోంది. గూగుల్ డేటా సెంటర్ కోసం ప్రీఫ్యాబ్ యూనిట్ ఏర్పాటుకు ఫిబ్రవరిలోనే అనుమతులు ఇచ్చారు. భూములు, పర్యావరణ అనుమతులు, ఇతర క్లియరెన్స్‌లను కూడా వేగంగా పూర్తి చేశారు. మొత్తం 9 వేల ఎకరాల పట్టా భూములు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోందని ఇందుకోసం 2 వేల 500 కోట్ల రూపాయల రుణం తీసుకుంటోంది. విశాఖ భాగస్వామ్య సదస్సుకు ముందే పెట్టుబడి, ప్రాజెక్టులను గరిష్ఠ స్థాయిలో గ్రౌండింగ్ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. 14,06,000 కోట్ల రూపాయల పెట్టుబడులు క్షేత్రస్థాయిలోకి వస్తే భారీగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అందుకే అనుమతుల వేగంతో పాటు భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది.

## రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

తాగునీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పవన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో 24,601 ఆవాసాల్లో 50,315 పనులను ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ‘హర్ ఘర్ జల్ - జలజీవన్ మిషన్’కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది. రూ.26,000 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపి, ఐదేళ్లలో కేవలం రూ.2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ప్రజల తాగునీటి కష్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు” అని దుయ్యబట్టారు. 2024లో ఈ పథకం ముగిసిపోవాల్సిన తరుణంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, నిర్మలా సీతారామన్‌లను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. వారి సహకారంతో ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించుకుని, పనులను వేగవంతం చేశామని తెలిపారు. “గత ప్రభుత్వం ఖర్చు చేయగా మిగిలిన పనులతో పాటు, ఇప్పటికే మేము రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేశాం. మీరు మాపై ఉంచిన నమ్మకమే మాకు శ్రీరామరక్ష” అని పవన్ పేర్కొన్నారు. తమది కక్షసాధింపుల ప్రభుత్వం కాదని, ప్రజాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందని పవన్ స్పష్టం చేశారు. “దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పులివెందుల నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పథకాలకు రూ.280 కోట్లు కేటాయించి 7 మండలాల్లోని 299 గ్రామాలకు నీరందిస్తున్నాం. అలాగే, వైసీపీ ఎంపీ ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మాకు పార్టీలు కాదు, ప్రజల సమస్యలే ముఖ్యం” అని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి మద్దతిచ్చారనే కారణంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం గ్రామ ప్రజలను నాటి శాసనసభ్యుడు తీవ్రంగా అవమానించారని, వారి వినతిపత్రాన్ని కళ్లెదుటే నలిపి పడేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల అభివృద్ధి కోసం తక్షణమే రూ.3.5 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి పథకాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులను కల్పిస్తున్నామని గణాంకాలతో వివరించారు. “రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్ల సామర్థ్యానికి అదనంగా 50 శాతం నుంచి 175 శాతం వరకు కేవలం ఈ ఐదేళ్లలోనే నిర్మించబోతున్నాం” అని తెలిపారు. నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అయితే, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

-మొదటిపేజీ తరువాయి

సుపారీ ఇచ్చి సొంత కుటుంబాన్నే బలితీసుకున్న చరిత్ర జగన్‌ది కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు దర్యాప్తును వేగవంతం చేస్తుంటే, సమాధానం చెప్పలేక జగన్ ముఖం చాటేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని ఈ కేసును నీరుగార్చారని, పులివెందులలోకి కేంద్ర దర్యాప్తు అధికారులు రాకుండా అడ్డుకున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన ఆరోపించారు.

### అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం పరుగులు

ఒకవైపు వైసీపీ విధ్వంసకర రాజకీయాలకు పాల్పడుతుంటే, తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి 61.60 లక్షల కుళాయిల ద్వారా 27.36 లక్షల కుటుంబాలకు తాగునీరు అందించే ‘జలజీవన్ మిషన్’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ‘పల్లె పండుగ 3.0’ కింద రూ.1,185 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతోందన్నారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 ద్వారా రాష్ట్రంలో రూ.7,170 కోట్లతో పేదలకు మూడు లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం సెంటున్నర స్థలం పేరుతో భూదందాలకు పాల్పడితే, తాము పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

### రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

రాయలసీమ సాగునీటి కష్టాలను తీర్చడానికి ఎన్టీఆర్ హంద్రీ-నీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు తన పాలనలో నిధులు కేటాయించి కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకువచ్చారని రాంప్రసాద్ రెడ్డి గుర్తుచేశారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకొని పది జిల్లాలను ‘హార్టికల్చర్ హబ్’గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. హైదరాబాద్‌లో ఐఎస్‌బీని ఏర్పాటు చేసిన స్ఫూర్తితో, మంత్రి నారా లోకేశ్ చొరవతో దేశంలోనే తొలిసారిగా ‘ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్’ను రాష్ట్రానికి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

### స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట

తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీలకు అండగా నిలుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, అధిక స్థానాలను కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో దౌర్జన్యాలతో స్థానిక సంస్థలను కైవసం చేసుకున్నారని, ఇప్పుడు చట్టబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి, మెరుగైన శాంతిభద్రతలే తమకు శ్రీరామరక్ష అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి చంద్రబాబుకు ఘన విజయాన్ని కానుకగా అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 “లీప్ స్కూళ్లను” అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్... 15,618 టూ-స్టార్... 19,099 త్రీ-స్టార్... 7,172 ఫోర్-స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

### నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకో వాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను “నైపుణ్యం పోర్టల్” పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకే తికత ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహిం చాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెనికేరులో రూ.47 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం...

**బీసీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన**

**మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే బండారు.**



**ఆలమూరు, అక్టోబర్ 5(మీ వార్త ప్రతినిధి )** కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నామని, ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో ఆదివారం రూ.47 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఓఎన్‌జీసీ సీఆర్‌సీ నిధులు రూ.14 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, మండల ప్రజా పరిషత్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన రహదారులు, కమ్యూనిటీ భవనాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. పెనికేరు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెనికేరు గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పెనికేరు గ్రామ సమగ్ర అభివృద్ధికి టీడీపీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు చూపుతున్న చొరవ, అందిస్తున్న సహాయ సహకారాలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని ఈదర చిన్నబాబు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి.

**కృష్ణా జిల్లా కలెక్టర్‌కు విహెచ్‌పీ వినతిపత్రం**

**మచిలీపట్నం, అక్టోబర్ 5: (మీ వార్త ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దసరా మహోత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, శాశ్వత ప్రాతిపదికన నిర్వహించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం కృష్ణా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీ దూళిపాల రాము, శ్రీ విజయబాబు, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.
ప్రకాశం బ్యారేజీ--అర్జునవీధి--ఇంద్రకీలాద్రి ఆలయానికి వెళ్లే ప్రధాన మార్గాల్లోని అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, చట్టవిరుద్ధమైనవిగా నిర్ధారణ అయిన ఆక్రమణలను తొలగించి ఆలయానికి సంబంధించిన సంప్రదాయ మార్గాలను పరిరక్షించాలని విహెచ్‌పీ కోరింది.దసరా ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదాను స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా పునరుద్ధరించి, ప్రతి సంవత్సరం శాశ్వత విధానంలో నిర్వహించేందుకు పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక, పారిశుద్ధ్య తదితర శాఖల మధ్య శాశ్వత సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది.ఆలయ హుండీ నిధులతో ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించొద్దు,దసరా ఉత్సవాల సమయంలో ప్రభుత్వ శాఖలు అందించే సాధారణ ప్రజా సేవలకు అయ్యే ఖర్చులను ఆలయ హుండీ నిధుల నుంచి కాకుండా సంబంధిత ప్రభుత్వ శాఖల బడ్జెట్ నుంచే భరించాలని విహెచ్‌పీ స్పష్టం చేసింది.ఆలయ ఆదాయాన్ని ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, ధార్మిక కార్యక్రమాలు, ఆలయ సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యంగా వినియోగించే విధంగా స్పష్టమైన విధానం ఉండాలని కోరింది.కామన్ గుడ్ ఫండ్‌పై పూర్తి పారదర్శకతకామన్ గుడ్ ఫండ్ సేకరణ, కేటాయింపు, వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని విహెచ్‌పీ కోరింది. ప్రతి సంవత్సరం నిధుల సేకరణ, కేటాయింపులు, వ్యయ వివరాలతో శ్వేతపత్రం లేదా వార్షిక ప్రజా నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేసింది.మాస్టర్ ప్లాన్ బహిర్గతం చేయాలి.ఇంద్రకీలాద్రి అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ప్రజల ముందుంచి, భూసేకరణ, రహదారులు, పార్కింగ్, క్యూ వ్యవస్థ, పారిశుద్ధ్యం, అత్యవసర సేవలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ప్రాజెక్టు వ్యయం, అమలు గడువులను స్పష్టంగా వెల్లడించాలని కోరింది.అలాగే ఘాట్ రోడ్, కొండ వాలు ప్రాంతాలు, రిటైనింగ్ నిర్మాణాలు, ప్రమాదకర రాతి ప్రాంతాలపై సాంకేతిక భద్రతా తనిఖీలు నిర్వహించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది.



ఈ సందర్భంగా విహెచ్‌పీ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ, ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉన్నాయని అన్నారు. భక్తుల ప్రయోజనాలు, ఆలయ పరిరక్షణ, పారదర్శక పరిపాలన కోసం ఈ అంశాలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న విహెచ్‌పీ ప్రతినిధులను ఆయన అభినందించారు."ఇంద్రకీలాద్రి విషయంలో తాత్కాలిక ఏర్పాట్లు కాదు---శాశ్వత పరిష్కారాలు కావాలి. ఆలయ మార్గాలను ఆక్రమణల నుంచి కాపాడాలి. మాస్టర్ ప్లాన్‌ను ప్రజల ముందు ఉంచాలి. ఆలయ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలి" అని డా. బూరగడ్డ శ్రీనాథ్ స్పష్టం చేశారు.విహెచ్‌పీ కృష్ణా జిల్లా

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి ఎస్ఐ పి. అప్పారావు

**రామయ్యపేటలో పోలీసుల ప్రజా అవగాహన సదస్సు**





**పోలవరం మీ వార్త అక్టోబరు 5** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్ఐ పి. అప్పారావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామయ్యపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు, కొట్లాటలు, బెదిరింపులకు పాల్పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. గ్రామస్థులందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు.
360 డిగ్రీల కెమెరాలతో నిఘా
నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల కదలికలను పసిగట్టేందుకు గ్రామంలో సీసీ కెమెరాలతో పాటు 360 డిగ్రీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీటి ద్వారా గ్రామంలో నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే మహిళలు, బాలల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, మాదకద్రవ్యాల వినియోగం మరియు విక్రయాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.
కొత్త చట్టాలపై అవగాహన
దేశంలో అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత ( బిఎన్ ఎస్ ఎస్ ), భారతీయ సాక్ష్య అధినియమం (బి ఎస్ ఏ వంటి నూతన చట్టాల గురించి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.
అత్యవసర వేళల్లో సంప్రదించాల్సిన నంబర్లు:
సైబర్ మోసాలు: 1930
అత్యవసర సేవలు: 112
మహిళల భద్రత: 1091
బాలల సహాయం: 1098

## గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం



**పుల్లలచెరువు, అక్టోబర్ 5 ( మీ వార్త )** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పుల్లల చెరువు టీడీపీ మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు అన్నారు. పుల్లలచెరువు మండలంలోని పెద్ద పీఆర్‌సీ, చిన్న పీఆర్‌సీ తాండా పంచాయతీల్లో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ రెండు పంచాయతీలకు చెరో రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించి సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు అత్యవసరంగా అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నట్లు చెప్పారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోట్ల గోవిందు అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి, మండల సీనియర్ నాయకుడు కాకర్ల కోటయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి, మండల సీనియర్ నాయకుడు రెంటపల్లి సుబ్బారెడ్డి, పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ నారు వెంకట్రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శనగా వెంకటేశ్వరరెడ్డి, మండల ఎస్టీ నాయకుడు దుప్పావత్ గోపాల్ నాయక్, పీఆర్‌సీ తండా నాయకులు హనుమంతు నాయక్, చిన్న మంత్రు నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు

**ముఖ్య అతిథులుగా**

**ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్**

**కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు**



**పోలవరం మీ వార్త అక్టోబర్ 4** కొయ్యలగూడెం మండలంలోని బయ్యన్నగూడెం లక్ష్మీ విరాన్సు కళ్యాణ మండపంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పాటి వెంకటరావు--విజయకుమారి దంపతుల కుమారుడు, కుమార్తె చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్న పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్నలను వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్నబాబు, బుజ్జి దొర, శ్రీను దొర, యరమళ్ల రాజు, నరేష్ చౌదరి పాల్గొన్నారు. అలాగే జల్లేపల్లి వెంకట చిరంజీవి, సిద్ధె రామారావు తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ పాలెం లో 30 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం-- పాల్గొన్న రాంకుమార్



**రౌతులపూడి అక్టోబర్ 5:( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** నిత్యం ప్రజలలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ బిజెపి పార్టీ అభ్యున్నతికి అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాకినాడ జిల్లా బిజెపి పార్టీ పూర్వ అధ్యక్షులు మరియు ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి చిలుకూరి రాంకుమార్ రౌతులపూడి మండలంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగాను , ఆయన 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని పి. ఎమ్. ఎమ్. వి. వై.కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో 30 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు ఆశ వర్కర్లకు సన్మానం ఘనంగా నిర్వహించారు.
ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇంచార్జి చిలుకూరి రామ్ కుమార్ హాజరై గర్భిణీ స్త్రీలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.లచ్చిరెడ్డిపాలెం గ్రామ యువ నాయకులు, బీజేవైఎం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జి చిత్ర పాపారావు ఆధ్వర్యంలో, రైతులపూడి మండల బీజేపీ అధ్యక్షులు లవుడు శ్రీను సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా సంక్షేమం, కుటుంబ సంక్షేమం సమాజ అభివృద్ధి ఒంటి కార్యక్రమాలు లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. మండల బీజేపీ నాయకులు మానెల్లి రమణ , అల్లు రాజబాబు , యామల దొర , శక్తి గణేష్ రావు, అప్పల రాజు జనసేన నాయకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**పాల్గొన్న నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు**



**కాకినాడ రూరల్, అక్టోబర్ 4 ( మీ వార్త ప్రతినిధి ):**రూరల్ నియోజకవర్గ పరిధిలోని రమణయ్యపేట వినాయక నగర్ వినాయక యూత్ ఏర్పర్చిన గణపతి నవరాత్రుల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో ముఖ్యఅతిథిగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తో పాటు ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల సూర్య ప్రసాద్, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్,రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాలాడి వెంకటేష్ ఫౌండేషన్ సభ్యుడు ఏసుబాబు, శ్రీను పాల్గొని భక్తులకు పేదలకు పాఠశాలకు భారీ ఎత్తున సుమారు 5,000 మందికి భోజనం ఏర్పాటు చేశారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ అంటే కాశీ అన్నపూర్ణ ప్రతి ఒక్కరికి కూడా కడుపునిండా అన్నం ఉంటది అదేవిధంగా ఈరోజు భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేసిన వినాయక యూత్ సభ్యులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## నిమ్మలగూడెంలో రూ. ఇప్పటివరకు 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు





**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 5: ( మీ వార్త ప్రతినిధి ):**మండల పరిధిలోని నిమ్మలగూడెం గ్రామం లో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గడిచిన రెండున్నర సంవత్సరాలలో తిరుమలాపురం గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో డ్రైనేజీలు సీసీ రోడ్లు, నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు.

# మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన సూపరింటెండెంట్

డా. జి.పద్మశ్రీ సోమవారం భాధ్యతలు స్వీకరించారు.



**మచిలీపట్నం అక్టోబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ నుండి పదోన్నతి పై మచిలీపట్నం జిజిహెచ్ సూపరింటెండెంట్ గా నియమితులైన విషయం విదితమే. ఈ సందర్భంగా డాక్టర్ లీల ప్రసాద్, జి జి హెచ్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ ( ఆర్ ఎం ఓ ) డాక్టర్ జి. బాను మూర్తి, ఇతర వైద్యులు ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన సూపరింటెండెంట్ డాక్టర్.పద్మశ్రీ మాట్లాడుతూ సిబ్బంది సహకారం తో ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలియచేశారు.

## వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీ లెక్కింపు



**గుడివాడ అక్టోబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను ఈ రోజు అనగా 05.10.2026 సోమవారం ఉదయం 9.00 గం లకు శ్రీ కె.శ్రీనివాస రావు, తనిఖీదారు, సూపర్వైజర్ మచిలీపట్నం వారి పరివేక్షణ లో శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మ వారి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు , సభ్యులు శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్, శ్రీ మన్నెం వీర నాగేంద్రరావు, శ్రీ ముంగం ఆంజనేయులు, శ్రీమతి తూము రాజ్యలక్ష్మీ, శ్రీమతి నూతలపాటి లక్ష్మీ పావని, శ్రీ పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ ఆకుల కొండలరావు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 64 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.25,16,520/-లు మరియు చిల్లర ద్వారా రూ.2,65,747/-/-లు వెరసి మొత్తము రూ.27,82,267/-లు మరియు అమ్మవారి అన్నదానం హుండీ ద్వార నోట్లు రూ.59,660/- మరియు చిల్లర ద్వార రూ.4,620/- వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, వుయ్యూరు, గుడ్లవల్లేరు, వేమవరం సేవా సమితి వారు మరియు వేమవరం గ్రామస్తులు, భక్తులు తదితరలు పాల్గొన్నారు. మరియు దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ది.06.10.2026 మంగళవారం ఉదయం 8.00 ల నుండి వర్షాలు సంవృధిగా పడుటకు శ్రీ అమ్మవారి సన్నిధిలో వరుణయాగం ,వరుణజపం నిర్వహించబడును అని ఆలయ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన రావు గారు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

## పోలవరం మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మంత్రి పార్ధసారథికి టీడీపీ నాయకుల వినతి



**పోలవరం మీ వార్త అక్టోబర్ 5** పోలవరం మండల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారథిని పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బోరాగం శ్రీనివాసులు టీడీపీ మండల అధ్యక్షుడు మంగిన వెంకట రమణ (కొండ)తో పాటు పార్టీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు పట్నాల నారాయణరావు ఆకుల రాజా వై. వినోద్ పాదం హేమ హరి కోరారు. మండల రివ్యూ సమావేశంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు పుష్కరాల ర్యాంపుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరిన నాయకులు డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై చర్చ నాయకుల వినతిపై మంత్రి పార్ధసారథి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి అభివృద్ధి పనులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## న్యాయవాదుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలి




**నరసాపురం ; అక్టోబర్ 5 మీ వార్త జిల్లా ప్రతినిధి.**నర్సాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు వద్ద నుండి నినాదాలు తో మెయిన్ రోడ్ మీదుగా ఆర్డీవో ఆఫీస్ కి ఆర్డీవో దాసు రాజుకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు జ్ఞానానందం మాట్లాడుతూ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చే అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని. విజయవాడ సీనియర్ అడ్వకేట్ ఒగ్గు గవాస్కర్ మీద రౌడీషీట్ ఓపెన్ చేయడం తగదని అడ్వకేట్ సోషల్ రైట్స్ అడ్వకేట్స్ పై దాడులు అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ జ్ఞానానందం. వైస్ ప్రెసిడెంట్ ఇంకేటి జాన్ కెనడి. బార్ అసోసియేషన్ సెక్రెటరీ కూరెళ్ళ సోమ శేఖర్. జాయిన్ సెక్రెటరీ దొంగ సుభాష్. కొత్తపల్లి రమేష్ నాయుడు. నెక్కంటి క్రాంతి కుమార్. పోలిశెట్టి రఘురాం. పోలిశెట్టి బాబ్జి. పుప్పాల వెంకట కృష్ణారావు. పోలిశెట్టి సూరిబాబు. తంగళ్ళ వెంకటేశ్వరరావు. జివిఎం వల్లభరావు. వర్మ. చేగొండిగని. నవీన్. కొప్పర్తి వెంకట్. కె అంబిక. కురెళ్ళ అన్నపూర్ణ. చల్ల జ్యోతి. కొప్పర్తి శిరీష. తదితర న్యాయవాదులు వినతిపత్రం అందించి ధర్నా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నూతన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డా . వెంకట రమణ ను కలసిన - ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం .



**విజయవాడ అక్టోబర్ 5(మీ వార్త ప్రతినిధి)** వైద్య రోగ్య శాఖలో ప్రభుత్వ గుర్తింపు మరియు సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం గల ఐఎన్‌టియూసి అనుబాధ ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఈ రోజు విజయవాడ చుట్టుగుంట లోగల రాష్ట్ర కార్యలయం లో , ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జి . ఆస్కార్ రావు నేతృత్వం లో కలసి -- నూతనం గా బఃద్యతలు స్వీకరించినందున పుష్ప గుచ్చం , దుస్సాలువా తో సత్కరించారు . ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజారోగ్య పరి రక్షణ కోసం తమ సంఘం డైరెక్టర్ తో కలసి పనిచేస్తామని , తద్వారా శాఖ ఉన్నతికి పాటుపడతామని అన్నారు . అలాగే తమ సంఘం తో ప్రబుత్వ నిబంధనల , కార్మిక చట్టాలను అనుసరించి డైరెక్టరేట్ అధికారులతోనూ , విద్ద ప్రోగ్రామ్ ఆఫీసర్లతో ను ఒక సంయుక్త సమావేశం ఏర్పాటుచేసి , దీర్ఘకాలం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలపై చర్చించాలన్నారు . దీనికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సానుకూలం గా స్పందిస్తూ , ప్రభుత్వ గుర్తింపు సంఘం కావున బాధ్యతాయుతమైన , నిర్మాణాత్మకమైన సహకారం తమకు అందించాలని , ఉద్యోగుల సమస్యలపై సానుకూలం గా స్పందించగలనన్నారు. అలాగే సంఘం విజ్ఞప్తి మేరకు సంయుక్త సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు .వీరితో బాటు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు టిడికే . సాగర్ ,జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస రావు. పి . అపరంజమ్మ , వి.వి సత్యనారాయణ బాబు , విజయ వర్ధన్ తదితరులు ఉన్నారు.

## బందరు మండలం కరా గ్రహరశీలో స్ప్రేయింగ్



**మచిలీపట్నం అక్టోబర్ 5(మీ వార్త ప్రతినిధి)** పెద్ద కరగ్రహారం చిన్న కర్ణహారం గ్రామాలలో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా దోమల నివారణలో భాగంగా ఎబెట్ స్ప్రే చేయించడం జరిగింది దీనిలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన నాగరాజు గారు బుర్ర రాము గారు జిల్లా మలేరియా అధికారి సబ్ యూనిట్ ఆఫీసర్ పాల్గొన్నారు పాల్గొన్నారు పి మురళి గారు తాళ్లపాలెం పిహెచ్సి ఎం పి హెచ్ ఓ కృపారావు ఎంపీహెచ్ఎస్ ఆ కోరి శ్రీనివాసరావు హెల్త్ అసిస్టెంట్ పివి సుబ్బారావు ఏఎన్ఎం భవాని ఆశా వర్కర్స్ పెద్ద కరక హారం పంచాయతీ సెక్రెటరీ పరస శ్రీహరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మరియు కో ఆర్డినేటర్ ను కలిసిన సోషల్ మీడియా టీమ్.





**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 05** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల పునర్నిర్మాణం లో భాగంగా డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా విభాగం లో నియమితులైన సందర్భంగా అవి రావడానికి సహకరించిన పి.గన్నవరం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ను వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి అనంతరం దుశ్శాలువా తో సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్ ను వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సన్మానించిన డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా సెక్రటరీ ఆకుమర్తి రమేష్, సోషల్ మీడియా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద దుర్గారావు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మీకు ఇచ్చిన పదవులను బాధ్యత తీసుకుని కూటమి ప్రభుత్వం వచ్చాక చేస్తున్న అక్రమాలను వెలుగులోనికి తీసుకువచ్చి రేపు రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో పార్టీ గెలుపు కోసం కష్టపడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి.గన్నవరం మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు కొండేటి సురేష్ బాబు కే జగన్నాధపురం మాజీ ఉప సర్పంచ్ అకుమర్తి దుర్గారావు,మరియు తదితరులు పాల్గొన్నారు .

## పార్టీకి కార్యకర్తలే వెన్నుదన్ను.

గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.

స్థానిక ఎన్నికల్లో, టిడిపి, జనసేన, బిజెపి సముష్టిగా పనిచేయాలి, మంత్రి పార్థసారథి.



**టీ. నర్సాపురం.( మీ వార్త ప్రతినిధి)** మండలం బొర్రంపాలెంలో , పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశానికి సోమవారం, ముఖ్య అతిథులుగా, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారికి ముందుగా పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, పోలవరం నియోజవర్గ టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు కూరాకుల రవీంద్ర , జీలుగుమిల్లి మండల, బీసీ సెల్ అధ్యక్షులు తోటబాలు, ముద్రగడ చిన్నారావు, పూలబొకే దుశ్చాల్వతో మంత్రి కొలుసు పార్థసారధికి ఘన స్వాగతం పలికారు, అనంతరం టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు వెన్నుదండని అని అన్నారు. నియోజవర్గంలోని పార్టీ నాయకుల వద్దకు కార్యకర్తలు సమస్యలు తీసుకువస్తే వాటిని వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నాయకులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో , టిడిపి, జనసేన, బిజెపి, పార్టీలు సమిష్టిగా కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, పోలవరం ఎఎంసి చైర్మన్, పొట్ట రామారావు, నాయకులు పారేపల్లి రామారావు, కాల్నీడి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు జోను బోయిన సోంబాబు, శీలం వినయ్ మోహన్. తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## కేతవరం గ్రామ అభివృద్ధికి రూ.3.29 కోట్లు

రూపు రేఖలు మారుతున్న గ్రామం



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 5 ( మీ వార్త ప్రతినిధి ):**చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలం కేతవరం గ్రామం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోంది. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గడిచిన రెండున్నర సంవత్సరాలలో కేతవరం గ్రామంలో సుమారు రూ.3.29 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.ఇందులో భాగంగా గతంలో రూ.23 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించగా, సోమవారం మరో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు జిల్లా, రాష్ట్ర, మండల నాయకులు శంకుస్థాపన చేశారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లకు కేతవరం గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కూటమి నాయకులు ఈ సందర్భంగా అన్నారు.

## బోటు యజమానులకు 50మందికి ఆయిల్ కార్డులు పంపిణీ

కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గారు శ్రీ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం అక్టోబర్ 5(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం మండలం పెద్ద కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గారు శ్రీ గోపు సత్యనారాయణ గారు ఆధ్వర్యంలో బోటు యజమానులకు 50 మందికి ఆయిల్ కార్డులను అందచేశారు, ఒక్క లీటరు డీజిల్ కి 9 రూపాయలు సబ్సిడీని అందిస్తున్నామని తెలిపారు,మోటారైజ్డ్ బోటులకు నెలకు 300 వందల లీటర్ల డీసెల్ ను అందిస్తున్నారని తెలిపారు,మన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారుల కొరకు వేట నిషేధ సమయంలో వేటకు వెళ్లేవారికి 20,000/- వేట నిషేధ భృతి అందించమని తెలిపారు.మన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం వివిధ పథకాలను అందిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ బండి వీరస్వామి, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, బోటు యజమానులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ప్రారంభించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్



**నెల్లూరు జిల్లా అక్టోబర్ 5 మీ( వార్తా ప్రతినిధి )** కోట గురుకుల పాఠశాలను అర్థాంతరంగా ఎవరికి చెప్పకుండా మధ్యలో వ్యక్తి వేసినారు ఈ విద్యార్థులను వాకాడు నాయుడుపేట గురుకుల పాఠశాలకు పంపించారు అయితే అక్కడ విద్యార్థులు అనేక రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు . గదులు చాలక వాష్ రూమ్ మరుగుదొడ్లు చాలక గదులు పడుకునే దానికి గదులు చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కనుక ఈ విద్యార్థి సంస్థలు పరిష్కరించాలని సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.స్పందించిన కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె ఆశిర్. కె చరణ్. పిడిఎస్యు సభ్యులు . పవన్ రాజు సాయి చరణ్ పాల్గొన్నారు

## కాలుష్య నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నేతలు





**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్** 5 డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమగ్ర కాలుష్య నివారణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. జనతా వారధి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో వాయు, నీటి, శబ్ద కాలుష్యంతో పాటు పారిశ్రామిక వ్యర్థాలు, బహిరంగ చెత్త దహనం, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలువల లోకి మురుగునీరు, నిర్మాణాల దుమ్ము వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో కాలుష్య ప్రమాద ప్రాంతాలను గుర్తించి పొల్యూషన్ రిస్క్ మ్యాప్ రూపొందించాలని, పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణ, నీటి వనరుల పరిరక్షణ, బహిరంగ చెత్త దహనం నివారణ, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల కాలుష్య ఫిర్యాదులకు కాలపరిమితితో కూడిన పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేసి, సంబంధిత శాఖలతో సమన్వయంతో సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి జిల్లా కన్వీనర్ చీకరమెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, రాష్ట్ర ఆక్వా కల్చరల్ సెల్ కన్వీనర్ గోకరకొండ గంగన్న స్వామి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు కుసుమ సునీత, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మెహబూబా, జిల్లా కార్యాలయ కార్యదర్శి డీవీఎస్ రాజు, రొక్కాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లను విధుల్లో కొనసాగించాలి.

ఏపీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కృష్ణా జిల్లా కమిటీ.



**కృష్ణా జిల్లా అక్టోబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** గత 5 సంవత్సరాల నుండి మచిలీపట్నంమున్సిపల్ కార్పొరేషన్ లో స్వచ్ఛ భారత్ ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లను వెంటనే విధుల్లో కొనసాగించాలి, వారికి పెండింగ్ లో ఉన్న 2 నెలలు వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈరోజు క్లాప్ ఆటో డ్రైవర్లను విధుల్లో కొనసాగించాలని కోరుతూ ఫైర్ స్టేషన్ వద్ద నుండి కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ వరకు ర్యాలీ, ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో గత 5 సంవత్సరాల నుండి ఎండానక వాననక, కరోనా సందర్భంలో సైతం ప్రాణాలకు లెక్కచేయకుండా విధులు నిర్వహించిన క్లాప్ ఆటో డ్రైవర్లను ఈరోజు కూటమి ప్రభుత్వం విధులనుండి తొలగించడం అన్యాయమని వారికి రావలసిన పెండింగ్ బకాయిలను, 2నెలల జీతాలు చెల్లించి, వారిని విధుల్లో కొనసాగించాలని ఆయన కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

కృష్ణాజిల్లాలో ఇదే కాంట్రాక్ట్ కింద మిగతా మున్సిపల్ లో పనిచేస్తున్న క్లాప్ ఆటోడ్రైవర్ విధుల్లో కొనసాగుతున్న కేవలం మచిలీపట్నంలోని కక్ష సాధింపు చర్యలో భాగంగా ఇక్కడ డ్రైవర్ నిలుపుదల చేయటం అన్యాయం అని ఆయన అన్నారు. ఈరోజు క్లాప్ ఆటోలు లేకపోవుట వలన పట్టణ పట్టణంలో అనేక చోట్ల చెత్త పేరుకున్న పరిస్థితి అదే విధంగా రాబోయే వర్షాకాలంలో అనేక వ్యాధులు ప్రబలే ఈ కాలంలో పారిశుద్ధ్యని మెరుగుపరుచుటకు వెంటనే తగు చర్యలు తీసుకుని క్లాప్ ఆటోల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ ఉపాధ్యక్షులు సిహెచ్ బుల్లెమ్మ మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యనికి ఉపయోగపడుతున్న క్లాప్ ఆటో డ్రైవర్లను కొనసాగించే అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు. ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు టి చంద్రపాల్ మాట్లాడుతూ కార్పొరేషన్ లో గత ఐదు సంవత్సరానికి పనిచేస్తూ ఈరోజు సడన్గా వారిని నిలుపుదల చేయటం వల్ల 43 కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి కాబట్టి ప్రభుత్వం ఈ 43 మంది కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన అధికారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ సిహెచ్. జయ రావు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజేష్ సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడటం జరిగింది.

# మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్




ఏలూరు పట్టణ పరిధిలో ఒక మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించడంతో అతనిని వెంటనే ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్లు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కోర్టు నందు ప్రొడ్యూస్ చేయగా కోర్టు అతనికి రిమాండ్ విధించింది. ఎవరైనా మైనర్ బాలికల పట్ల చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు పట్టణ పోలీసులు తెలియపరిచారుడయల్ 112 ఫిర్యాదుపై తక్షణ స్పందన. ??ఏలూరు పట్టణ పరిధిలో మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు మహమ్మద్ మునీర్ రా/శ సర్దార్ వైస్ 60 సంవత్సరాలు తంగెళ్ళమూడి కి చెందిన వ్యక్తి నీ ఏలూరు టౌన్ పోలీసులు కేవలం నిమిషాల వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు.ఎమర్జెన్సీ నెంబర్ 'డయల్ 112' ద్వారా అందిన సమాచారంతో పోలీసులు తక్షణమే స్పందించి నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరపరిచారు.ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు, ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ అశోక్ కుమార్ మరియు వారి సిబ్బంది సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.

బాధితురాలికి భరోసానిస్తూనే, తక్షణ చర్యలు తీసుకుని నిందితుడైన వృద్ధుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరపరిచారు. ఈ సందర్భంగా ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు కీలక సూచన చేశారు.

ఎవరైనా సరే ఆపదలో ఉంటే క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే 'డయల్ 112' కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే పోలీస్ యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు తగిన సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారుల రక్షణే ధ్యేయంగా ఏలూరు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు.

# ఈనెల 9న ఫిలిం భవన్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర ...

పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రివర్యులు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన వలస సుభాష్ చంద్ర బోస్ ప్రముఖ సంఘ సేవకులు.....

వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ...



**చిగురుమామిడి అక్టోబర్ 05 ( మీ వార్త విలేకరి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ మాజీ మంత్రివర్యులు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల తొమ్మిదిన కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర కు వారిని ఆహ్వానం పలకడం జరిగింది వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అదేవిధంగా కరీంనగర్ నగరపాలక సంస్థలో మేయర్ ఛాంబర్ లో మేయర్ కోలగాని శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సన్మానం చేసి వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమానికి ఆహ్వానం పలకడం జరిగింది వలస సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సంస్కృతి జాతర నిర్వహిస్తున్నట్లు కళాకారులు జానపద కళాకారులు జానపద గ్రూప్ సాంగ్ జానపదం పాడేవారు మహిళా కోలాటం బృందాలు బతుకమ్మ ఆటలు తెలంగాణ సంస్కృతి జానపద వివిధ కళా ప్రదర్శన ఈ కార్యక్రమానికి జానపద కళాకారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమానికి వచ్చే కళాకారులు సమాచారం కోసం ఈ సెల్ నెంబర్ ను 9 4 4 0 9 8 8 0 0 1 సంప్రదించాలని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు అంతరించిపోతున్న జానపద కళలకు అడ్డుకట్ట అడుగంటి పోతున్న పల్లె వాతావరణం కి అడ్డు చెయ్యి కనుమరిగి పోతున్న సహజ జీవనశైలికి వెలుగు కిరణం కలలు 64 వీటిని చతశష్టి కళలు అంటారు ఇందులో వృత్తి కళలు కూడా ఉన్నాయి కలనే వృత్తిగా చేసుకుని జీవించడమే కళగా మలుచుకొని బ్రతుకు బండి లాగుతున్న జాతులు ఉన్నాయి అవివారికి సహజంగా వచ్చినయ్ కళా జీవితంలో ఒక భాగం జనం నుండి సహజంగా ఏర్పడిన కలలే జానపదాలు వాటిని ప్రదర్శించి ప్రతిబింబ చేయడమే తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతిక జాతర ప్రధాన ఉద్దేశం అందుకే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు కళాకారులకు ఉచితంగా ప్రదర్శన సర్టిఫికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు అశేష అనుభవం కళా నైపుణ్యము ప్రదర్శించే ఈ మహా జాతరకు అందరు ఆహ్వానితులే అందరికీ సుస్వాగతం ఈ కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయం అని వలస సుభాష్ చంద్ర బోస్ తెలిపారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ రమేష్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కర్ర సూర్య శేఖర్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ రమణ రావు ప్రముఖ జానపద కళాకారులు గుండేటి రమేష్ సంకల్ప సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "గురుబ్రహ్మ గురువిష్ణుః గురుదేవో మహేశ్వరఃలిగురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః"




**నర్సాపురం ; అక్టోబర్ 5 మీ వార్త జిల్లా ప్రతినిధి.**నరసాపురం అల్లూరి కళ్యాణమండపంలో ఏపీ ప్రైవేట్ జూనియర్ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ప్యాజీపీమా) ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, అధ్యాపకులను ఘనంగా సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ .సమాజం ఉన్నతంగా ఉందన్నా, నేడు ప్రపంచంలో ఎందరో వైద్యులు, శాస్త్రవేత్తలు అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారంటే అది కేవలం గురువుల చలవే అని ఆయన కొనియాడారు. జీవితంలో సరైన మార్గనిర్దేశం చేసే ఉపాధ్యాయులు దొరకడం విద్యార్థులకు దక్కిన వరం అని పేర్కొంటూ.. గురువుల సేవలను గుర్తించి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన ప్యాజీపీమా నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నప్రసాద సేవ

సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ

సేవాభావంతో ముందుకొచ్చిన కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్--పద్మావతి దంపతులు



**ఎటపాక, అక్టోబర్ 5 మీ వార్త ప్రతినిధి:** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామానికి చెందిన ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్--పద్మావతి దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి సోమవారం భక్తులు, దాతల సహకారంతో అన్నప్రసాద సేవను కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సేవాభావంతో ముందుకొచ్చి కార్యక్రమాన్ని నిర్వహించిన కుసుమరాజు సురేష్--పద్మావతి దంపతులను భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

# మానవత్వం చాటుకున్న త్రినేత్ర హాస్పటల్ ఎండీ డాక్టర్ చావల నాగేంద్రబాబు..

పేషెంట్ కి మూడు రోజులు వైద్యంతోపాటు ఉచిత మందులు ఆహారం అందించి మానవత్వం చాటుకున్న వైద్య సిబ్బంది ..

పలువురు ప్రశంసలు...







**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం చీడూరు చెందిన ఎస్టీ కొండ్రెడ్డి కుటుంబానికి చెందిన సంకూరు వెంకటరెడ్డి కి ఇద్దరు కుమారులు జ్వరంతో బాధపడుతూ జంగారెడ్డిగూడెం త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వెళ్లారు. చిన్నారులకు ఏమీ తెలియని పరిస్థితుల్లో హాస్పటల్ సిబ్బంది అక్కున చేర్చుకుని వారి వివరాలు తెలుసుకొని వారికి ఆధార్ కార్డులు గాని రేషన్ కార్డు గాని ఏమీ లేనటువంటి పరిస్థితుల్లో కనీసం ఓపి చీటికి కూడా డబ్బులు లేకుండా వారికి ఉన్న స్థితిలో వైద్యం అందించి మానవత్వం చాటుకున్నారు. త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ ఎండి చ వల నాగేంద్ర బాబుకి సిబ్బందికి బాధితులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో మానవత్వాన్ని చాటుకున్నారు. వీరిని పలువురు అభినందించారు. మూడు రోజులు తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న బాధితులకి 5 రోజులు పాటు ఆహారం అందించి ఉచిత మందులు అందజేశారు. ఎటువంటి డబ్బులు తీసుకోకుండా వైద్యం అందించారు .కార్పొరేట్ వైద్యాన్ని నిరుపేదలకు కూడా అందుబాటులో ఉంచుతామని డాక్టర్ చ వాల నాగేంద్ర బాబు తెలిపారు . ఉచిత వైద్య సేవలు. అందించిన డాక్టర్ చవల నాగేందర్ బాబును ను పలువురు స్వచ్ఛంద సామాజిక కార్యకర్తలు ప్రజలు ఆయన కు అభినందనలు తెలియజేశారు..

# "పి ఎమ్ సూర్య ఘర్" పథకం మీద అవగాహన కొరకు "సేవ సేతు" అను కార్యక్రమం



**పెడన అక్టోబర్ 5(మీ వార్త ప్రతినిధి)** అక్టోబర్ నెల 6,7 మరియు 8 తేదీలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పెడన , బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం "పి ఎమ్ సూర్య ఘర్" పథకం మీద అవగాహన కొరకు "సేవ సేతు" అను కార్యక్రమం పెడన గూడూరు రోడ్డులో దేవాంగ కళ్యాణమండపం లో పెట్టడం జరిగినది.

సౌర విద్యుత్ ను ప్రతి ఇంటికి చేరువ చేసే పథకమే.పి ఎమ్ సూర్య ఘర్ అను కార్యక్రమం. ఈ పథకం పెట్టుకోవాలనే వినియోగదారుల కి సంవత్సరానికి 6% వడ్డీకి బ్యాంకు రుణం ఏర్పాటు చేయబడుతుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో బ్యాంక్ వారిని కూడా ఉంచడం జరుగుతుంది. మధ్యవర్తుల తో సంబంధం లేకుండా సోలార్ ప్యానెల్స్ విక్రేతల తో సరాసరే ఏర్పాటు చేసే విధంగా ఈ కార్యక్రమం రూపు దించడం జరిగినది. ఈ సందర్భంగా సోలార్ పలకలు పెట్టుకునే విషయం లో ఏవైనా సందేహాలు ఉన్నా లేదా కొత్తగా సోలార్ కనెక్షన్ తీసుకునే వారు ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ అధికారులు, బ్యాంక్ ప్రతినిధులు మరియు సోలార్ పలకల విక్రేతలు అందరూ ఒకే చోట ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగినది.జి .గోవింద రావు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మచిలీపట్నం డివిజన్.

.

# మొగల్తూరు మండలంలో రూ. 2.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్, బొమ్మిడి నాయకర్.

పల్లె పండుగ 3.0' తో పల్లెల్లో ప్రగతి పరుగులు.. సీసీ రోడ్లు, మినీ గోకులాలకు శంకుస్థాపన.

గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం: రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్.



**నరసాపురం అక్టోబర్ 5మీ వార్త జిల్లా ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా, ఈరోజు మొగల్తూరు మండల పరిధిలో 'ఎదీ-+=ూవీ +' నిధులతో మంజూరైన రూ. 1.59 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, రూ. 52 లక్షల వ్యయంతో మినీ గోకులాల నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా, జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన అందిస్తోందని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు, పల్లెల్లో మౌలిక వసతుల కల్పన పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ 'పల్లె పండుగ 3.0' కార్యక్రమమే నిదర్శనమన్నారు. 'ఎదీ-+ =ూవీ +' నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ.. పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని వివరించారు. అలాగే మినీ గోకులాల ద్వారా పాడి రైతుల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునందిస్తున్నామన్నారు. ఒకవైపు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి, అహర్నిశలు శ్రమిస్తుండగా.. నరసాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఉద్ఘాటించారు.
ఈ 'ఎదీ-+ =ూవీ +' నిధుల ద్వారా మంజూరైన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను మొగల్తూరు మండల పరిధిలోని శేరేపాలెం, రామన్నపాలెం, కె.పి.పాలెం నార్త్, కె.పి.పాలెం సౌత్, మోడి, కొత్తోట, పాతపాడు గ్రామాలలో ముమ్మరంగా చేపట్టనున్నారు. సకాలంలో నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మరియు పార్టీల కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లె పండగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయ్

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

భీమవరం మండలం దొంగపిండి, కొత్తపూసల మర్రు, గుట్లపాటు, గొల్లవాని తిప్ప, అనాకోడేరు, ఎల్ ఎన్వీ పురం గ్రామంలో పలు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, పలు సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం ; అక్టోబర్ 5 మీ వార్త జిల్లా ప్రతినిధి.** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా సోమవారం భీమవరం మండలం దొంగపిండి, కొత్తపూసల మర్రు, గుట్లపాటు, గొల్లవాని తిప్ప, అనాకోడేరు, ఎల్ ఎన్వీ పురం గ్రామంలో పలు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. దొంగపిండి గ్రామంలో జీఎస్ బి రోడ్డుకు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, కొత్తపూసల మర్రు గ్రామంలో జీఎస్ బి రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 1.0,2.0, నాబార్డ్ లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్ల ప్రారంభోత్సవం, గూట్లపాడు గ్రామంలో జీఎస్ బి రోడ్డు, సీసీ రోడ్ల శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, గొల్లవాని తిప్ప గ్రామంలో జీఎస్ బి రోడ్లు, సీసీ రోడ్డు శంకుస్థాపన, అనాకోడేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, ఎల్ ఎన్ వి పురం గ్రామంలో సీసీ రోడ్లు, జీఎస్ బి రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లును ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గత రెండేళ్లలో 'పల్లె పండుగ 1.0', 'పల్లె పండుగ 2.0' కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం నియోజక వర్గంలో అన్ని గ్రామాలు పల్లె పండగ తో అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థిని ప్రతిభ



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 5 :** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని దేవవరపు శ్రీ లక్ష్మీ మాన్విత చెస్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. అనకాపల్లిలోని భాష్యం బ్లూమ్ సిబిఎస్ఇ స్కూల్ వేదికగా అక్టోబర్ 4 న నిర్వహించిన 9 వ ఎపి స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్-2026లో యు-12 బాలికల విభాగంలో శ్రీ లక్ష్మీ మాన్విత ఈ ఘనత సాధించింది. పోటీలో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి 2 వ స్థానం కైవసం చేసుకుని ట్రోఫీని అందుకున్నారు.
ఈ సందర్భంగా పాఠశాల ఎజిఎం వి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం శ్రీ చైతన్య పాఠశాలల ప్రధాన లక్ష్యాలలో ఒకటని, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఆర్ఐ పి గౌతమ్ మాట్లాడుతూ... చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని, లక్ష్మీ మాన్విత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ పి రామరాజు మాట్లాడుతూ... లక్ష్మీ మాన్విత తన ప్రతిభ, కృషి, ఏకాగ్రతతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించేందుకు నిరంతరం ఆమెను ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థిని సాధించిన విజయాన్ని డీన్ మనేష్, సి ఇంచార్జి శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జి బి కల్పన, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గౌరీ దేవి, ఎఒ విజయ్, పదవ తరగతి ఇంచార్జి త్రిమూర్తులు అభినందించారు.

# పల్లె పండుగ 3.0తో కుక్కునూరు మండలానికి భారీగా రహదారి నిధులు



**కుక్కునూరు, అక్టోబర్ 05(మి వార్తా ప్రతినిధి)**
పల్లె పండుగ 3.0, ఏపీ రూరల్ రోడ్ స్ట్రెంతెనింగ్ ప్రాజెక్ట్ ద్వారా మండలంలో రహదారుల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో భారీగా నిధులు మంజూరయ్యాయి. మండలంలోని దాచారం, గొమ్ముగూడెం గ్రామపంచాయతీల పరిధిలో 9 బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.4.10 కోట్లు కేటాయించారు. అదేవిధంగా పి ఆర్ ఆర్ ప్లైన్ కింద మరో రూ. 4.8 కోట్లు వాటిలో మండలంలో మూడు ప్రధాన రహదారుల అయిన గుంపెనపల్లి గ్రామం నుండి గణపవరం గ్రామం వరకు 2.28 లక్షలు, మద్దిగట్ల గ్రామం రహదారి కి 1.81 లక్షలు, మిట్టగూడెం గ్రామం రహదారికి 71 లక్షలు మొత్తంగా మండలంలో 8 కోట్ల 90 లక్షలు గ్రామీణ రహదారుల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.
ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలకు ఎమ్మెల్యే చిర్రి ప్రత్యేకంగా దృష్టి సారించి మండలానికి రహదారుల కోసం గణనీయమైన నిధులు కేటాయించడంతో ప్రజలు, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.
రహదారుల అభివృద్ధితో గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు సౌకర్యం కలుగుతుందని జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ తెలిపారు. కుక్కునూరు మండలంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆర్థిక సహకారం.



**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** మండలం లోని రాచన్నగూడెం గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు బర్రింకలపాడులోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి ఆర్థిక సాయం కోరారు.గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తుల అభ్యర్థనను స్పందించి వెంటనే సహాయం అందించిన ఎమ్మెల్యే బాలరాజుకు కు రాచన్నగూడెం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు..

## తునిలో ఘనంగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి**, తుని, అక్టోబరు 5 : తుని పట్టణంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ కార్యాలయం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. తుని వెంకటేశ్వర స్వామి ఆలయ వీధిలో, బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో ఈ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన జీవిత బీమా, టర్మ్ ఇన్సూరెన్స్, సేవింగ్స్, రిటైర్మెంట్ ప్లాన్లపై అవగాహన కల్పించడంతో పాటు, వారి కుటుంబ ఆర్థిక భద్రతకు అనుగుణంగా బీమా సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తమ సేవల కొరకు 9780268999 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు. బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడిఓఎ పులివర్తి చక్రవర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సాగర్ బిత్రా, బీఏఎం ఎన్ హర్ష వర్ధన్, బ్రాంచ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 5 :** అనకాపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు పి శివాజీ (10 వ తరగతి), పి హేమంత్ (10 వ తరగతి), ఎమ్ ప్రవీణ్ కుమార్ (9వ తరగతి) ఈ నెల 11 నుండి 13 వరకు కృష్ణా జిల్లా, నూజివీడులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అదేవిధంగా స్కూల్ గేమ్స్ వుడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 హ్యాండ్ బాల్ ఎంపికలో ఆర్ నవీన్(ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం), రిషిరాజ్ (8 వ తరగతి)లు ఈ నెల 9 నుండి 11 వరకు తెనాలిలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, కె రవి తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎమ్ వివిఎస్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## వెలుగు కార్యాలయంలో ఘనంగా సామూహిక సీమంతాల వేడుకలు



**అల్లవరం, అక్టోబర్ 5 ( మీ వార్త ప్రతినిధి ):**దేశంలో గ్రామీణ శిశు, మాతా సంరక్షణకు మూలస్తంభాలుగా నిలిచిన అంగన్వాడీ కేంద్రాలు దిగ్విజయంగా ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకొని, ఆరో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అల్లవరం మండలంలో ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు స్త్రీ,శిషు సంక్షేమ శాఖ సూచనల మేరకు మండల పరిధిలోని వెలుగు కార్యాలయం నందు సీడీపీఓ శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో 'అంగన్వాడీ ఉత్సవ్', 'పోషణ్ పక్షోత్సవం' మాస వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ?ఈ వేడుకల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అల్లవరం రెవిన్యూ అధికారి, విద్యాశాఖ అధికారి మరియు అల్లవరం పి హెచ్ సి వైద్యుల సమక్షంలో నిర్వహించారు . ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గత ఐదు దశాబ్దాలుగా అందుతున్న సేవలను కొనియాడారు. గర్భిణులు మరియు బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాహార విజయం ఎంత ముఖ్యమో వివరించారు. గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో పౌష్టికాహారాన్ని ఎందుకు భాగం చేసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వైద్యులు మరియు అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. ?ఈ వేడుకలను విజయవంతం చేయడంలో మండలంలోని అంగన్వాడీ వర్కర్లు.అందరూ క్రియాశీలకంగా పాల్గొని, కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీమతి లీలా కుమారి, విజయలక్ష్మి కుమారి కె. రత్నకుమారి, ఎం ఎస్ ఎస్ విజయ లక్ష్మీ, సీతా మహాలక్ష్మి, భవాని,శమంతక మణి,నిర్మల తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ లో మహిళా కమిటీని నియమించిన బుల్లెట్ ధర్మారావు.



**విజయవాడ అక్టోబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణాజిల్లా.(ఎన్ టి ఆర్.జిల్లా). లో పశ్చిమ నియోజకవర్గం నందు రాధా రంగా మిత్రమండలి మహిళ కమిటీ నియామకము అంగరంగ వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు ఉ జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు గారు హాజరై వారి ఆధ్వర్యంలో 11 మందికి నియామక పత్రంలను అందజేసినారు. ముందుగా రంగా గారి,శ్రీకృష్ణదేవరాయలు గారి విగ్రహాల కు ఘన నివాళులర్పించి. అనంతరం అధ్యక్షురాలు శ్రీమతి ఆకారపు విజయ కుమారి మరియు నూతన కమిటీ సభ్యులు, బుల్లెట్ ధర్మారావు గారిని దృశ్యాలువాతో ఘనంగా సత్కరించి ఆయనకు అభినందనలు తెలిపినారు. ఈ కమిటీలో అధ్యక్షురాలు గా శ్రీమతి ఆకారపు విజయ కుమారి(ఎస్ సి. హిందూ మాదిగ)ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి ఇంజమూరి ఉష(కాపు) ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి జిల్లా పల్లి శిరీష(ఎస్ సి) ట్రెజరర్ గా శ్రీమతి నగరికంటి షాలోమి(ఎస్ సి ఎమ్ ఎల్) జాయింట్ సెక్రటరీలుగా, శ్రీమతి ఆకారపు భవాని, చాపల మడుగు నాగమణి, కందుకూరి రమణ, యర్రా లక్ష్మి, నాగరత్నమ్మ,ఉప్పర లక్ష్మి,యర్రా శిరోమణి. అన్ని కులాల వారితో ఈ కమిటీ నియామకం జరిగినది.. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు గారు మాట్లాడుతూ రంగా గారి ఆశయాలను ప్రజలలోకి తీసుకుని వెళుతూ పేద ప్రజలకు అండగా నిలబడాలని రాబోవు ఎన్నికలలో జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారికి మనమందరము అండగా నిలబడి వారి గెలుపునకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. కుంభ వెంకటేశ్వరరావు, మల్లాడి రాజేష్, పగిడిపల్లి రాజేశ్వరి,నారం శెట్టి కూర్మారావ్, పేటేటి నాంచారయ్య,కరణం దివాకర్,గడ్డిగోపుల నరేష్,ఎరుపల్లి కనకరావు,చలపాక సురేష్, ఎల్ఐసి రాంబాబు, మట్టా దత్తుడు, తోట బుజ్జి నాయుడు, వన్నెంరెడ్డి ప్రసాదు, పాల్గొనగా ఈ కార్యక్రమానికి కుల,మతాలకు అతీతంగా రంగా గారి అభిమానులు,పవన్ కళ్యాణ్ గారి అభిమానులు.వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం గావించినారు..

## యర్రవరం అరటి మార్కెట్ వద్ద ఘనంగా అన్నసంతర్పణ

.వినాయక చవితి పురస్కరించుకొని చేపటిన అన్నప్రసాద వితరణ.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం , అక్టోబర్ 05,(మీ వార్త విలేఖరి)** మండలంలోని యర్రవరం గ్రామంలో, జాతీయ రహదారని ఆనుకొని ఉన్న అరటి మార్కెట్ వద్ద ఓనర్స్, మరియు వర్కర్స్ అద్వర్యంలో భారీ అన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. వినాయకుని చవితి, పూజలు నేపద్యంలో ప్రతీ ఏటా ఈ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని మార్కెట్ సభ్యులు సమిష్టిగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 5వేల మంది భక్తులు ఈ అన్న ప్రసాదాని స్వీకరించారని అన్నారు.అన్నసంతర్పణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరటి మార్కెట్ ఓనర్స్ మరియు వర్కర్స్, సభ్యులు, పలువురు నాయకులు పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర.

పత్తిపాడు నియోజకవర్గం.





**ఏలేశ్వరం; అక్టోబర్ 5 (మీ వార్త విలేకరి)**మండలంలోని ఎర్రవరం పి.ఎం.శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం కాకినాడ జిల్లాలోని ప్రముఖ చారిత్రక,విద్య మరియు పర్యావరణ కేంద్రాలకు విజ్ఞాన విహారయాత్ర (ఎక్స్‌పోజర్ విజిట్)ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్. కన్నబాబు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పి.ఎం.శ్రీ కార్యక్రమంలో భాగమైన ప్రాయోగిక అభ్యసనలో భాగంగా ఈ పర్యటనను ఏర్పాటు చేశారు.ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రాంతాలను సందర్శించి ఆచరణాత్మక అవగాహన పెంపొందించుకున్నారు.కోరింగ మ్యాంగ్రోవ్ అడవులు పర్యావరణ వ్యవస్థ,జీవ వైవిధ్యం మరియు ఉప్పుపొద అడవుల సంరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు.జేఎన్‌టీయూ కాకినాడ ఉన్నత విద్య,ఇంజనీరింగ్ రంగంలో పరిశోధనలు మరియు భవిష్యత్తు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.రంగరాయ మెడికల్ కాలేజ్ వైద్య విద్య,ఆరోగ్య సేవలు మరియు వైద్య రంగంలో ప్రవేశానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పొందారు.శిల్పారామం ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ కళలు,సంస్కృతి మరియు హస్తకళల విశిష్టతను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.గాంధీ భవన్,మహాత్మా గాంధీజీ జీవిత విశేషాలు,ఆయన బోధించిన ఆదర్శాలు మరియు దేశభక్తి విలువల గురించి విద్యార్థులు నేర్చుకున్నారు.పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల భద్రత,క్రమశిక్షణతో ఈ పర్యటన దిగ్విజయంగా పూర్తయినట్లు హెచ్ఎం తెలిపారు. తరగతి గది విద్యతో పాటు ఇటువంటి ప్రత్యక్ష పరిశీలన యాత్రలు విద్యార్థుల మానసిక వికాసానికి,భవిష్యత్తు లక్ష్యాల నిర్దేశానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.4.81 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీకారం





**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 05 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు.నియోజకవర్గంలోని పెద్ద తాడేపల్లి - హౌసింగ్ బోర్డ్ కాలనీ,రామన్నగూడెం నుంచి వెల్లమిల్లి బ్రిడ్జి వరకు, చినతాడేపల్లి జిఎస్బి రోడ్డు, కొండ్రుపోలు బిటి రోడ్డు, పుల్లాయిగూడెం,మెట్ట ఉప్పరగూడెం, మోదుగగుంట, వెంకట్రామన్నగూడెం, ఉప్పరగూడెం, జగన్నాధపురం, నవాబు, నిడదవోలు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి మారంపల్లి వరకు బిటి రోడ్డు గ్రామాలను అనుసంధానం చేస్తూ మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఈ రహదారి పనులకు మొత్తం అంచనా వ్యయం రూ.4.81 కోట్లు ఖర్చవుతుందన్నారు. గతం గత ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తానని చెప్పి పనికిరాని ప్రదేశాలలో స్థలాలను కేటాయించి, రహదారుల సౌకర్యం లేకుండా జగన్మోహన్ రెడ్డి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసారన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లపై జగన్మోహన్ రెడ్డి తాము ఖర్చు చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆయా కాలనీలలోని ప్రజల అభ్యర్థన మేరకు, వారితోనే తీర్మానం చేయించి జగనన్న కాలనీ పేరును తొలగించి నరేంద్ర మోడీ కాలనీగా మార్చేందుకు ప్రభుత్వం దృష్టిలో ఉంచుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం సూర్యారావు, తహసీల్దార్ ఎం సునీల్ కుమార్, ఎంపీడీవో వి చంద్రశేఖరం, కూటమి నాయకులు అడపా ప్రసాద్, వాడపల్లి సుబ్బరాజు, పుల్లా బాబీ, పరిమి రవికుమార్, పసల కొండా, నరిసే సోమేశ్వరరావు, మద్దిపాటి ధర్మేంద్ర, పసుమర్తి రామ లక్ష్మణ్, మద్దిపాటి రవితేజ, వట్టికూటి అబ్బూ,మెట్ట ఉప్పరగూడెం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెంలో డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ తనిఖీలు

సిజిఆర్ ఫార్మా లో సోదాలు

బిల్లులు లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు వెల్లడి

రికార్డులు స్వాధీనం, నిర్వహకుడుపై కేసు నమోదు

అన్ని కోణాల్లో దర్యాప్తు : డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ పి.అరుణ్ బాబు వెల్లడి






**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 05 ( మీ వార్త ప్రతినిధి )** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గత కొన్నాళ్లుగా బిల్లులు లేకుండా పెద్ద ఎత్తున మందుల అమ్మకాలు జరుపుతున్న నిర్వాహకుడి గుట్టు రట్టయింది. సాక్షాత్తు డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ తనిఖీలలో ఇది బట్టబయలు కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఆరు నెలల కాలంలో నే సుమారు కోటి రూపాయలు విలువైన మందులు ఎటువంటి బిల్లులు లేకుండానే విక్రయించినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. నకిలీ మందులతో పాటు బిల్లులు లేకుండా అమ్మకాలు చేస్తూ పెద్ద ఎత్తున జీఎస్టీ ఎగవేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనికి తగ్గట్టుగానే సోమవారం నాటి డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ తనిఖీలలో వెల్లడైన విషయాలు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. పట్టణంలోని టూ టౌన్ ప్రాంతంలో పాత ప్రభాత టాకీస్ ఎదురుగా సందులో చలంచర్ల మురళి అనే వ్యక్తి సిజిఆర్ ఫార్మాతో పాటు మరికొందరి పేర్లతో సుదీప ఫార్మా, ఏఎంసీ ఫార్మా లను నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ పి.అరుణ్ బాబు సోమవారం సిజిఆర్ ఫార్మా లో తనిఖీలు నిర్వహించి సోదాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చలంచర్ల మురళి, మరికొందరు వివిధ రకాల పేర్లతో ఫార్మా ఏజెన్సీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తమకు అందిన పక్కా సమాచారం మేరకు వచ్చి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. మందులు కొనుగోలుకు సంబంధించిన స్టేట్మెంట్లు ఉన్నాయి గాని, అమ్మకాలకు సంబంధించిన స్టేట్మెంట్లు ఎక్కడ లేవన్నారు. ఇది చాలా నేరపూరితమైన అంశం అని ఆయన స్పష్టం చేశారు. బిల్లులు లేకుండా అమ్మకాలు చేయడం ద్వారా జీఎస్టీ కూడా ఎగవేత జరిగిందన్నారు. గత ఆరు నెలల కాలంలో నే సుమారు కోటి రూపాయల వరకు ఈ వ్యవహారం జరిగి ఉంటుందని తాము ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు. అంతకు ముందు జరిగిన మందులు కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. జీఎస్టీ అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తాము తీసుకువెళ్తామన్నారు. వారు కూడా దీనిపై తగిన చర్యలు తీసుకుని ఎంత మొత్తంలో జీఎస్టీ కట్టలేదో తెలుస్తారని చెప్పారు. ఈ ఏజెన్సీ ద్వారా నకిలీ మందులు ఏమైనా సరఫరా అవుతున్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తు ఉంటుందన్నారు. అలాగే వీరికి మందులు తయారీ కంపెనీ ఏమైనా ఉందా అనే అంశం కూడా పరిశీలిస్తున్నామన్నారు. ఇక్కడి నుంచి వివిధ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్లకు, హోల్సేల్ అండ్ రిటైల్ డీలర్లకు మందులు సరఫరా చేసినట్లు గుర్తించామన్నారు. సోమవారం ఉదయం నుంచి తమ విజిలెన్స్ బృందం ఇక్కడకు వచ్చి తనిఖీలు చేపట్టిందన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా తాను కూడా ప్రత్యక్షంగా ఇక్కడికి రావడం జరిగిందన్నారు. మందులు ఇక్కడి నుంచి ఎక్కడెక్కడకు సరఫరా అయ్యాయి అనే దానిపై ఉదయం నుంచి విజిలెన్స్ బృందం విచారిస్తుండగా మొదట్లో సహకరించలేదు కానీ, ఇప్పుడిప్పుడే కాస్త సహకరిస్తున్నారని తెలిపారు. విచారణలో తెలిపిన వివరాలతో ఆయా ఆసుపత్రులకు, ఏజెన్సీలకు, డీలర్ల వద్దకు కూడా వెళ్లి తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే తాడేపల్లిగూడెంతో పాటు విజయవాడ, తణుకు తదితర ప్రాంతాలలో నాలుగు బృందాలు తనిఖీలు చేస్తున్నాయన్నారు. బిల్లులు లేకుండా మందులు అమ్మడం, జీఎస్టీ ఎగవేయడం, రికార్డులు లేకపోవడం తదితర కారణాలతో చలంచర్ల మురళిని ఇంటరాగేషన్ చేస్తున్నామని డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ అరుణ్ బాబు వివరించారు. కంప్యూటర్ హార్డ్ డిస్క్, రికార్డులు స్వాధీనం చేసుకోవడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. అవసరమైన అన్ని కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ తనిఖీలలో ఔషధ నియంత్రణ మండలి విజిలెన్స్ ఏడి చంద్రశేఖర్, విజిలెన్స్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ షేక్ అబిద్ అలీ, విజయవాడ డ్రగ్ ఇన్స్పెక్టర్లు భూపేష్, కృష్ణ, డిపార్ట్మెంట్ ఎస్ఐ ప్రతాప్ లు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల సమస్యలు పరిష్కారానికి గ్రామ సభ

పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**వేలేరుపాడు, అక్టోబర్ 05 (మి వార్తా ప్రతినిధి)** నార్లవరం పంచాయతీ కొత్తూరు సచివాలయం మరియు తిరుమలాపురం పంచాయతీ నందు శ్రీయుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూశేఖరణ) ఏలూరు వారు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నకు గురై అగుచున్న భూములకు సంబంధించి భూసేకరణ చేసిన భూముల నిమిత్తం గ్రామ సభ నిర్వహించారు.సదరు గ్రామ సభ కు శ్రీమతి టి . మణి దివ్య సీనియర్ అసిస్టెంట్, జి . జ్యోతి జె ఏ శ్రీమతి యామిని సి ఓ, ఏ రామారావు జె ఏ హాజరై స్ట్రక్చర్ వాల్యుయేషన్ వివరములు తెలిపి, అర్జీ లు తీసుకొన్నారు.సదరు అందుబాటులో లేని మిగిలిన పిడిఎఫ్స్ వివరములు స్థానిక వి అర్ ఓ అందజేయవలసినదిగా తెలిపారు . అదేవిధంగా నేడు కోయిదా, కట్కూరు, సిద్దారం మరియు బుధవారం రుద్రంకోట మరియు రేపాకగొమ్ము గ్రామ పంచాయతీలో జరిగే గ్రామ సభల్లో మీకు పెండింగ్ ఉన్న భూమి తాలూకు డబ్బులు, ఇంటికి రావాల్సిన డబ్బుల అర్జీలు స్వీకరిస్తారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవలసినదిగా కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

మండల బిజెపి నాయకులు



**కుకునూరు, అక్టోబర్ 05 (మి వార్తా ప్రతినిధి)** మండలం లో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో పల్లె పండుగ 3.0 గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రహదారులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల కల్పనకు పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చూడుతోంది లివీబిజి రామ్ జీ లి పల్లె పండుగ 3.0 కింద 5,838 కోట్లతో 8,571 కిలోమీటర్లు గ్రామీణ రహదారులను నిర్మాణం చేయనుంది ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయడం తో పాటు డ్రైనేజి వ్యవస్థ లను బలోపేతం చేస్తూ పంచాయితీ భవనాలు మౌలిక వసతులు కల్పించనుంది మరియు పల్లె పండుగ 3.0 కింద కుక్కునూరు మండలానికి 9 బీటి రోడ్లు మంజూరు చేసారని భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పలు అంశాల పైన చర్చించడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం, మరియు పంచాయతీ నుంచి బిజెపి తరపున సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గా అయినా పోటీ చేసి గెలుపొందాలని పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి అభ్యర్థులందరిని గెలిపించుకుందామని మండల అధ్యక్షులు కె వి ఎన్ దొర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ధార్మిక సెల్ కో - కన్వీనర్ వాడపల్లి లక్ష్మణచార్యులు, ప్రధాన కార్యదర్శి బాలమణి కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాచమడుగు వరలక్ష్మి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు బిట్టా అప్పారావు, కార్యవర్గ సభ్యులు బొల్లు చైతన్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విఆర్ఏల రిలే నిరసన దీక్షలు



**ముమ్మిడివరం అక్టోబర్ 5 మీవార్త** విలేఖరి ముమ్మిడివరం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సమైక్య ఆంధ్ర షెడ్ నందు గత 20 రోజులుగా వీఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్నారు సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తూ గత 20 రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం నుండి ఏ విధమైన సమాచారం లేదని వాపోయారు.మేము బ్రిటిష్ కాలం నుండి పనిచేస్తున్నా చాలీచాలని జీతాలతో రెవిన్యూ లోని కీలకమైన అన్ని పనులు చేస్తూ ఉన్నామని,ఒక పూట ఉద్యోగ మైనప్పటికీ రెండు పూటలా చేస్తూ కనీస వేతనం అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెలు కొరకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని,పేస్కేల్ అమలు చెయ్యాలని నామినీ విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు డిఏ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు రామేశ్వరపు శ్రీనివాసరావు,సత్యనారాయణ మాగాపు రాము,మంగ నారాయణ, సత్యం,ఏ లక్ష్మి ,వెంకటేష్, వంటపాటి శ్రీనివాస్, కె.లోవలక్ష్మి,పి.భారతి, యజ్ఞనారాయణ,వాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సేవాభావం అందరికీ ఆదర్శం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూ. గో :**ప్రధాని మోదీ సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి మండలం రామవరంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకుని గత నెల 17 నుండి ఈ నెల 17 వరకు చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా సేవా జ్యోతి యాత్రను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన సేవ భావాన్ని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గొల్లు హేమతులసి, గిరడా గంగాభవాని,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురక్షితమైన మంచినీరు అందించడమే ముఖ్య ఉద్దేశం:





ఎమ్మెల్యే నల్లమిల్లి

**ఉమ్మడి తూ గో :** రాష్ట్ర ప్రజానీకానికి సురక్షితమై_న మంచినీరు అందించాలనేది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైన మంచినీరు ఇవ్వాలనే సంకల్పంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం బిక్కవోలులో జల జీవన మిషన్ పథకానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో వినియోగించు కోలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 30 వేల కోట్లు జలజీవన్ మిషన్ కింద మంచినీటి పథకాలకి నిధులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పటివరకు కార్యక్రమం కింద అనపర్తి నియోజకవర్గంలో 33 వర్కులు ప్రోగ్రెస్ లో ఉన్నాయో వాటికి 58.25 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా మంజూరైన మరో 25 పనులకు 17.35 కోట్లు కలిపి 75.6 కోట్లు జలజీవన మిషన్ కింద అనపర్తి నియోజకవర్గంలో మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా అవసరమైన రంగంపేట మండలానికి సంబంధించి ఒకింత నిరాశకు గురి కావడం జరిగిందని ఆ విషయంపై ఇటీవల కాలంలో మంత్రి, కమిషనర్ తో మాట్లాడటం జరిగిందని అన్నారు. తొందర్లోనే రంగంపేట మండలానికి కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పుడు కొత్తగా దాదాపు 42 కోట్లకు ప్రపోజల్స్ పంపించామని అది కాకుండా గ్రిడ్ లో కూడా రంగంపేట మండలానికి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రంగంపేట మండలానికి త్రాగు,సాగునీరు అందించడం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.సి గురుకులాల సిబ్బంది కి వేతనాలు చెల్లించాలి







జీతాలు చెల్లించని కాంట్రక్టర్ పై చర్యలు తీసుకోవాలి సిఐటియు.

**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 28 బిసి గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వంట సిబ్బంది వాచ్మెన్లు శానిటేషన్ సిబ్బంది యొక్క మూడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 2026 మార్చి ఏప్రిల్ నెలల జీతం డబ్బులు కార్మికులకు చెల్లించకుండా తన సంతానికి వినియోగించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికుల తోటి పనులు చేయించుకుని వేతనాల డబ్బులను కాంట్రాక్టర్ వాడుకోవడం చట్ట వ్యతిరేకమని ఈ విషయంపై కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఒక వర్కర్ కి సంవత్సర కాలంగా వేతనం చెల్లించకుండా జీతం డబ్బులను కాంట్రాక్టర్ వాడుకొని అడిగితే నీ డబ్బులు నేను వాడుకున్న నా దగ్గర ఉన్నప్పుడు ఇస్తాను నీకు చేతనైంది చేసుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పరిష్కారం కావడం లేదని సిఐటియు పేర్కొన్నది కార్మికుల జీతాలు డబ్బులను సంతానికి వాడుకొని కార్మికులను పస్తులు ఉంచుతుంటే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని సిఐటియు పేర్కొన్నది ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ బిసి గురుకుల విద్యాసంస్థల జిల్లా సమన్వయ అధికారిని పిలిచి సమస్యను తక్షణ పరిష్కరించాలని ఆదేశించారు కాంట్రాక్టర్ల డిపాజిట్ లో డబ్బులు ప్రిన్సిపల్స్ ఆధీనంలో ఉన్నాయని వాటిలో నుంచి వేతనాలు చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు సమస్యల పరిష్కారం చేయకపోతే పూర్తిగా వంటలు బంద్ చేస్తామని సిఐటియు నేతలు పేర్కొన్నారు కాంట్రాక్టర్ నుండి కాకుండా బీసీ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ నుండి నేరుగా కార్మికుల వేతనాలు చెల్లించాలని ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. అధికారులు కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ సహాయ కార్యదర్శి కే సత్య కార్మికులు సుశీల సురేష్ ఉషారాణి సుమ

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్నిమాపక భద్రత తప్పనిసరి

**ఆదిలాబాద్ ఘటన నేపథ్యంలో ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు చేపట్టాలి**

**తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల ఆదిలాబాద్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో భద్రతా ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు, వారి బంధువులు, వైద్యులు, సిబ్బంది నిరంతరం ఉంటారని, ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

**అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలి:**

ప్రతి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు (డీఎంహెచ్‌వోలు) ఆసుపత్రులను స్వయంగా తనిఖీ చేయాలని కోరారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర హెచ్చరిక వ్యవస్థలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ భద్రత మరియు అగ్నిమాపక శాఖ అనుమతులను పరిశీలించాలని సూచించారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తుగా భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దాలని పేర్కొన్నారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిలుకర రవికుమార్ కోరారు.

## నకిరేకల్ కమల్ గార్డెన్ లో ఆత్మ శిక్షణ

– అంతర పంటలపై రైతులకు అవగాహన





**నల్గొండ :** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని కమల్ గార్డెన్ లో వ్యవసాయ శాఖ – నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఆత్మ – ఆర్ పి ఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఎల్ డి ఓ లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధాన పంటతో పాటు అంతర పంటలు వేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, నేల సారం పెరుగుతుందని తెలిపారు. అంతర పంటల సాగులో మెళకువలు, సబ్సిడీతో వచ్చే విత్తనాలు, పరికరాల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధుర క్షణాలను పదిల పరిచేది ఫోటోగ్రఫీ;

మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం , అక్టోబర్ 05,(మీ వార్త విలేకరి)** ప్రతి మనిషి జీవితంలో మరపురాని క్షణాలను, తీపి గుర్తులుగా పదిలపరిచేదే ఫోటోగ్రఫీ అని ప్రతిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ఆదివారం ఏలేశ్వరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ది ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో మధుర క్షణాలను పదిలపరిచే విధంగా లూయిస్ డాగ్ రే కనుగొన్న కెమెరా ద్వారా కోట్లాదిమందికి ఉపాధి కలిగిందన్నారు. 18వ శతాబ్దంలో కనుగొన్న ఈ కెమెరా కాలానుగుణంగా మార్పులు చెందుతూ నేడు డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టిందన్నారు. కెమెరా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలకు జీవన వృత్తిగా మారిందన్నారు. ఫోటోగ్రఫీని నమ్ముకుని జీవిస్తున్న వారంతా సమైక్యంగా ఉండడం ద్వారా వారి ఐక్యతను చాటొచ్చన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా దేశం నాయకులు జ్యోతుల వీరస్వామి, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపాలకృష్ణ, జనసేన నాయకులు పెంటకోట మోహన్ లు ఫోటోగ్రాఫర్లు యూనియన్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫోటో కార్మికులంతా సమైక్యంగా ఉంటే అనేక విజయాలను సాధించవచ్చు అన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా స్వర్ణ పూడి శ్రీనివాసరావు, చిక్కాల సురేషు, అధ్యక్షులుగా ములుగు రవికుమార్, కార్యదర్శి కర్రీ శ్రీహరి, కోశాధికారి సెదగం సురేష్, ఉప కార్యదర్శిగా మడికి శామ్యూల్, ఉపాధ్యక్షులుగా కంచు దుర్గాప్రసాద్, గౌరవ సలహాదారులుగా మామిడి నూకరాజు, పిల్ల రాంబాబు, జింకల సత్యనారాయణ, కానూరు చిన్ని, చిక్కాల శ్రీనివాస రామ లక్ష్మణరావు, తమరాల రాధాకృష్ణ, గణేశుల మా ఊళ్ళ రావు, వజ్రంగి రాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏజ్జు వీరబాబు, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా జగటాపు వెంకటేష్, గుండ వీర వెంకట సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జిగా వాసంశెట్టి రాంబాబు లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర కమిటీ, డాగ్రే సురక్ష యోజన రాష్ట్ర కమిటీ, ఫోటోగ్రాఫర్స్ కాకినాడ జిల్లా కమిటీ, రాజమండ్రి జిల్లా, కోనసీమ జిల్లా కమిటీ గౌరవ సభ్యులు వీరిని దృశ్యాలువాల తో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గంప సాయి పవన్, నామన భాస్కర్ లు సారధ్యం వహించి నడిపించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రమాణస్వీకారంతో ముగిసింది.

## మోడీ ఆశయాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం: ప్రవీణ్ కుమార్



**పెంటపాడు అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను ప్రజలకు చేరువ చేయడమే తమ లక్ష్యం అని బిజెపి నేత జామి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను బిజెపి నేతృత్వంలో పెంటపాడులో 13 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆదివారం స్వచ్ఛభారత్ లో భాగంగా పెంటపాడు బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు) ఆధ్వర్యంలో కోనేరు చెరువుగట్టుపై గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి ఓబీసీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జామీ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడంలో పెంటపాడు పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమం ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో నిర్వహిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి శేషు మాట్లాడుతూ మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ మార్గాన్ని అనుసరించడమే తమ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి రామకృష్ణారెడ్డి, పిన్నింటి రామకృష్ణ, కిల్లాడ చంద్రకళ, కోలా రామకృష్ణ, మట్టా అప్పారావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యన్నగూడెంలో ఘనంగా పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు

ముఖ్య అతిథులుగా

ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్

కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు



**పోలవరం మీ వార్త అక్టోబర్ 5** కొయ్యలగూడెం మండలంలోని బయ్యన్నగూడెం కళ్యాణ మండపంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పాటి వెంకటరావు-- విజయకుమారి దంపతుల కుమారుడు, కుమార్తె చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్న పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్నలను వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్నబాబు, బుజ్జి దొర, శ్రీను దొర, యరమల్ల రాజు, నరేష్ చౌదరి పాల్గొన్నారు. అలాగే జల్లేపల్లి వెంకట చిరంజీవి, సిద్ధె రామారావు తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



### భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



### 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు



చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.



## అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.

